సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడపబడుచున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్‌లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :43,చీఫ్ ఎడిటర్ : వల్లె మధుసూదన్ చారి,వెల రూ. 4/-
శుక్రవారం 27 - 02 - 2026

### దేశ యువత, ప్రజలకు దేశ యువత, ప్రజలకు

## రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

కేంద్రం పై తప్పుడు ప్రచారం.. కాంగ్రెస్ నాయకుల పై రామచందర్ రావు ఆగ్రహం
రాహుల్ గాంధీ ఆత్మపరిశీలన చేసుకో.. రామచందర్ రావు స్ట్రాంగ్ కౌంటర్
జీవితాలను నాశనం చేయొద్దు..

మూసీ ప్రాజెక్టు కోసం ఇళ్లను కూల్చివేయాలని చూస్తే బిజెపి అడ్డుగోడగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు.

మూసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఆ పార్టీ ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి కొమురయ్య, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, ఇతర నాయకులతో కలిసి పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



మూసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఆ పార్టీ ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి కొమురయ్య, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, ఇతర నాయకులతో కలిసి పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసింది

సచివాలయంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి , కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు.

తెలంగాణ విద్యావిధానంపైన ఃఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ పేరుతో ఉన్న నివేదికను సీఎంకు అందజేశారు.

జాతీయ విద్యా విధానం తరహాలోనే తెలంగాణలోనూ త్వరలోనే ప్రత్యేక విద్యా విధానం తీసుకురాబోతున్నామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే.

విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు.

ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఆకునూరి మురళి చైర్మన్‌గా ఏర్పాటైన ఈ కమిషన్ పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యత మెరుగుదల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల అభివృద్ధి వంటి అంశాలపై నివేదికలు సమర్పిస్తూ విద్యా సంస్కరణలకు కృషి చేస్తోంది

కమిషన్ నివేదిక అందిన నేపథ్యంలో త్వరలోనే తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకించే అవకాశం ఉంది.

వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి నూతన విద్యాపాలసీ రాష్ట్రంలో అమలులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### త్వరలో న్యూ

## ఎడ్యుకేషన్ పాలసీ

**సీఎం రేవంత్‌రెడ్డికి విద్యా కమిషన్ నివేదిక**

**త్వరలోనే అమలు!**

**ఏమ్యాన్యుఫాక్చరింగ్ పవర్‌గా తెలంగాణ**

**రాష్ట్రాభివృద్ధికి మీ సహకారం కావాలి**



విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసింది .సచివాలయంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ' మిగతా 2లో

## బాల్క సుమన్‌కు దక్కని ఊరట



- క్యాతనపల్లి ఘటనలో జైలులో ఉన్న బాల్క సుమన్
- పెండింగ్ లో ఉన్న కస్టడీ పిటిషన్
- ఈరోజు కస్టడీ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోనున్న కోర్టు
- చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు న్యాయస్థానంలో కాస్త నిరాశ ఎదురయింది.

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు న్యాయస్థానంలో మిగతా 2లో

## చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది.

ఒకవైపు యుద్ధనౌకలను మొహరిస్తూ టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఒకవైపు యుద్ధనౌకలను మొహరిస్తూ టెహ్రాన్‌పై మిగతా 2లో

## భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి.



భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపును సున్నాకు తగ్గించడంపై మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి



- జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, వివిధ శాఖల లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క ) అన్నారు.
- ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను మంత్రి సీతక్క తో పాటు కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు మిగతా 2లో

కుమ్మెర ఘటన మాటలకందని విషాదం
ఈ కేసులో హంతకులను కాపాడటం సిగ్గుచేటు
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
బాధిత కుటుంబానికి పరామర్శ
చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్
సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్
నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్
ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు.
ఈ సందర్భంగా భూదాన్ భూ బాధితులను కలిసి పరామర్శించారు.
ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం..
ఇది నా బాధ్యత అని భరోసా ఇచ్చారు.
అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు.
ఇందిరమ్మ రాజ్యం అంట ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు.
శత్రుదేశం మీద దండయాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో పేదల మీద దాడి చేశారని మండిపడ్డారు.

### ఒరిజినల్ గాంధీలు ఒకప్పుడు ఉండేవారు..

## ఇప్పుడెవరూ లేరు

**తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి**

**పసిగుడ్డు ఏం పాపం చేసింది?**

**బాధిత కుటుంబంతో కలిసి మాట్లాడుతున్న కేటీఆర్**

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా భూదాన్ భూ బాధితులను కలిసి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అని మిగతా 2లో

ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అని భరోసా ఇచ్చారు. అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు.



## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధి చెబుతాం



- 6 గ్యారంటీలు, 420 హామీల అమలు తేదీ ప్రకటించాలి
- పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు.
- పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారే రక్ష అని అన్నారు.

పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. మిగతా 2లో

### కక్షలు కట్టడం కాదు...

## ముందు ఆస్పత్రి కట్టు రేవంత్‌రెడ్డి

**కాళేశ్వరం' వెనక ఎంతో శ్రమ**

గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు రెడీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌కు మేం సిద్ధం: హరీశ్‌రావు

'గోదావరి జలాలపై అసెంబ్లీలో మాట్లాడదామని సీఎం అంటున్నారు. ఈ సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం.



'గోదావరి జలాలపై అసెంబ్లీలో మాట్లాడదామని సీఎం అంటున్నారు. ఈ సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు. ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదనైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలే న్యాయ నిర్ణేతలు. మిగతా 2లో

### ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం

## 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది.


**ఇజ్రాయెల్‌తో భారత్ పలు కీలక ఒప్పందాలు**

'ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది'

ఇజ్రాయెల్: హోలోకాస్ట్ మృతులకు ప్రధాని మోదీ నివాళులు

పలు ఒప్పందాలపై నరేంద్ర మోదీ-నెతన్యాహు సంతకాలు చేసుకున్నారు.

ఇజ్రాయెల్ ప్రధానితో నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు.



ఇజ్రాయెల్‌తో భారత్ పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. పలు ఒప్పందాలపై నరేంద్ర మోదీ-నెతన్యాహు సంతకాలు చేసుకున్నారు. ఇజ్రాయెల్ ప్రధానితో నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు. భారత్‌లో పర్యటించాలని నెతన్యాహును ప్రధాని మోదీ ఆహ్వానించారు. మిగతా 2లో

### మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన వెంటనే...

## ఇరాన్ పై అమెరికా దాడి చేస్తుంది



- రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న మోదీ
- మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై ఒవైసీ విమర్శలు
- మోదీ పర్యటన అనంతరం అంతర్జాతీయంగా పెను మార్పులు సంభవిస్తాయని వ్యాఖ్య

భారత విదేశాంగ విధాన చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. మిగతా 2లో

# హైడ్రాకు మరోసారి మొట్టికాయలు వేసిన హైకోర్టు

## ప్రైవేట్ భూమిలో ఫెన్సింగ్ వేసిన హైడ్రా




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26:** ఫెన్సింగ్ తీసేవరకు బాధితులకు రోజుకు రూ.1 లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశం ఉప్పల్ - మల్లాపూర్‌లోని భాభానగర్ సొసైటీలో రెండు 500 చదరపు గజాల ప్రైవేట్ ప్లాట్లకు కంచె వేసిన హైడ్రా దీనిపై హైకోర్టులో పిటిషన్ వేసిన ప్లాట్ల యజమానులు దీనిపై విచారణ జరిపి కంచెను వెంటనే తొలగించాలని ఆదేశించి, రూ.1 లక్ష జరిమానా విధించిన హైకోర్టు ఈ జరిమానాను పిటిషనర్లకు చెప్పించాలని.. అలాగే కంచె తొలగించే వరకు పిటిషనర్లకు రోజు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించిన హైకోర్టు

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,








**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26:** అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మాతృభూమికి సేవ చేస్తూ సాగించిన సంఘ్ ప్రయాణాన్ని ఆవిష్కరించే 'శతక్' చలనచిత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ స్వయం సేవకులు మరియు బిజెపి కార్యకర్తల కోసం ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక షోను కూకట్ పల్లి 'వై' జంక్షన్‌లోని "లేక్ షోర్ మాల్" లో వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో ప్రదర్శించారు. రాజేశ్వరరావు నియోజకవర్గంలోని సంఘ సేవకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి సమిష్టిగా "నమస్తే సదా వత్సలే " అంటూ ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం మరియు సామాజిక సేవకు అంకితభావంతో శతాబ్ద కాలంగా నిరంతరం సేవలందిస్తోందని అన్నారు. "వ్యక్తి వికాసం నుంచి దేశ వికాసం" అనే లక్ష్యంతో సంఘ్ చేసిన కృషి దేశ సమగ్రత, సంస్కృతి పరిరక్షణకు ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. యువత సంఘ్ ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సేవకులు, బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# ధ్వజస్థంభ ప్రారంభోత్సవ వేడుకలో జనసేన నాయకులు: ప్రేమ కుమార్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26:** మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ధ్వజస్థంభ ప్రారంభోత్సవానికి జనసేన నాయకులు పండుగ సూర్య మరియు పండుగ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్,బడే విశ్వేశ్వర్ రావు,కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు, ప్రభుచైతన్య,రణదీప్,సుదర్శన్,రాము, మురళి , పులగం సుబ్బు, అప్పారావు, మాధవి ,ప్రదీప్, మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ : ప్రేమ కుమార్.






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26:** మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ సమీపంలోని సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ , అనంతరం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు -- సామాజిక న్యాయం, పారదర్శక పాలన, యువతకు అవకాశాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. "జనసేన ఉద్యమి" కార్యక్రమం ద్వారా పార్టీకి కట్టుబడి పనిచేసే క్రియాశీలక సభ్యులను తయారు చేసి, గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బలమైన సంస్థాగత నిర్మాణం చేయడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జనసేన సాదక్ బాధ్యతలు, వారి పాత్ర, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, సభ్యత్వం ద్వారా ఉద్యమిలను పార్టీ లోకి ఆహ్వానించి పార్టీనీ బలోపేతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కార్పొరేషన్ జనసేన నాయకులు నందగిరి సతీష్, బొర్రా వెంకట్ అప్పారావు, కొల్లా శంకర్, వేముల మహేష్, కిషోర్ నాగరాజు, మండలి అనిల్,బడే విశ్వేశ్వర్ రావు,కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, చిట్టి బాబు,ప్రభు చైతన్య,రణదీప్,సుదర్శన్,రాము, మురళి , పులగం సుబ్బు, అప్పారావు, మాధవి ,ప్రదీప్, మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులను అవమానించిన డిపిఓ జగదీశ్వర్, డిఎల్పిఓ శ్రీనివాస్ లను సస్పెండ్ చేయాలి





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 26 - ఫిబ్రవరి -26:** అధికారుల పై చట్టపరమైన చర్యలు గూర్చి మంత్రి సీతక్క, మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద కి ఫిర్యాదులు చేస్తాం డిపిఓ జగదీశ్వర్, డిఎల్పిఓ శ్రీనివాస్ లు మా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ, సర్పంచులకు వెంటనే క్షమాపణ చెప్పాలి టి పి సి సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ స్టేట్ ఇంచార్జి తిప్పారావు సంపత్ హుజురాబాద్ మండలం సింగపూర్ కిడ్స్ కాలేజీలో గత రెండు రోజులుగా.సైదాపూర్, వీణవంక మండలాల 53 మంది నూతన సర్పంచులకు నిర్వహిస్తున్న జనరల్ ఓరియంటేషన్ శిక్షణలో అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను ద కించపరిచేలా ఉందని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ స్టేట్ ఇంచార్జ్ తిప్పారపు సంపత్ తీవ్రంగా మండిపడ్డారు. జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. శిక్షణ పేరుతో మా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, మహిళా సర్పంచులను అవమానపరిచే విధంగా ఒక నేరస్తులుగా, ఒక స్కూలు పిల్లలుగా, నిలిచోబెట్టిన డిపిఓ జగదీశ్వర్, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి సైదాపూర్, ఎంపీడీవో రాజేశ్వరరావు ఇల్లంతకుంట, ఎంపీఓ సురేందర్ వీణవంక, గ్రామ సెక్రటరీ రేవంత్ రెడ్డి, స్వచ్ఛభారత్ రమేష్ లు కుర్చీలపై కూర్చొని సర్పంచ్ లను నిలబెట్టడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని మా సర్పంచులను నిలబెట్టి, తాము మాత్రం కుర్చీల్లో కూర్చొని ఫోటోలకు ఫోజులిస్తూ అహంకారాన్ని ప్రదర్శించారని ఆరోపించారు. పోలీసులు నేరస్తులను మీడియా ముందు ఎలాగైతే నిలబెట్టి ఫోటోలు తీస్తారో, అదే విధంగా నూతన సర్పంచులను నిలబెట్టి ఫోటోలు దిగడం వారిని అవమానించడమేనని తిప్పారపు సంపత్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులను అవమానపరిచిన సదరు అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులకు కనీస గౌరవం ఇవ్వని అధికారులు శిక్షణ ఇవ్వడానికి అనర్హులు. అధికారుల నియంతృత్వ ధోరణిని సహించేది లేదు ఇలాంటి ఘటనలు మా ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఉన్నాయని తిప్పారపు సంపత్ హెచ్చరించారు మా సర్పంచ్ లను అవమానించిన ఈ అధికారుల పై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి, మా మహిళ సర్పంచులను అవమానించినందుకు మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద కి ఫిర్యాదు చేస్తాము, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, వివిధ పార్టీల సర్పంచులను అవమానించిన ఘటనను జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకొని వారి పై సస్పెన్షన్ వేటు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము ఈ సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడీ రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ చిట్యాల రేవంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రేణిగుంట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సున్నం చెరువులో హైడ్రా వదిలేసిన భూమిని ప్రభుత్వ భూమిగా నిర్ధారించడంతో సంతోషమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణపై స్పందిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు ప్రధానంగా... సున్నం చెరువులోని 29, 30 సర్వే నంబర్ల భూమి ప్రభుత్వ భూమేనని రెవెన్యూ రికార్డుల్లో స్పష్టమని తెలిపారు... అసోసియేషన్, స్థానికుల ఫిర్యాదులతో స్వయంగా వెళ్లి పరిశీలించానన్నారు... ఆ భూమిని హైడ్రా టేకప్ చేసి పార్క్‌గా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని, లేకపోతే కబ్జాలకు అవకాశం ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఆ భూమిపై అగ్రిమెంట్లు చేసుకున్నట్లు సమాచారం ఉందన్నారు. గతంలో ఎంఆర్వో, ఇరిగేషన్ తదితర శాఖలు కలిసి ఫెన్సింగ్ చేసినట్లు చెప్పారు... హైడ్రా కమిషనర్‌కు చిత్తశుద్ధి ఉంటే మిగిలిన భూమిని కూడా టేకప్ చేసి ఫెన్సింగ్ చేయాలని, లేదంటే అనుమానాలు తలెత్తుతాయని వ్యాఖ్యానించారు... ఈ విషయంపై హైడ్రా కమిషనర్‌కు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధికి సహకరిస్తాను కానీ కబ్జాలను సహించబోనని స్పష్టం చేశారు... నల్లచెరువు, సున్నం చెరువుల అభివృద్ధికి ధన్యవాదాలు తెలిపినా, కబ్జాలు జరిగితే ఊరుకోనని హెచ్చరించారు... కూకట్ పల్లి నియోజకవర్గంలో 1310 ఎకరాల భూమి కాపాడినట్లు చేసిన ప్రకటనను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు... రాజకీయ నాయకుడిలా వ్యవహరిస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేయొద్దని హైడ్రా కమిషనర్‌కు సూచించారు... కూకట్ పల్లి లో ప్రభుత్వ భూమి నీ 148 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పార్కులు, పాఠశాలలు, ఎస్టీపీలు, స్మశానవాటికలు నిర్మించామని పేర్కొన్నారు... తాను కాపాడిన భూముల విలువ వేల కోట్ల రూపాయలు అయినా, ఎప్పుడూ ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు... 1310 ఎకరాల ప్రభుత్వ భూమి కూకట్ పల్లి లో లేదని స్పష్టం చేశారు... కూకట్ పల్లి లో కబ్జాలు జరిగితే నిర్ధారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... శేర్లింగంపల్లి, కుత్బుల్లాపూర్ ప్రాంతాల భూములను కూకట్పల్లికి ముడిపెట్టొద్దని సూచించారు... నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్నింటికీ తానే ఫెన్సింగ్ చేయించానని తెలిపారు... చెరువుల అభివృద్ధికి మద్దతు ఇస్తాను కానీ అక్రమాలను సహించనని స్పష్టం చేశారు... 1007 సర్వే నంబర్ భూమిపై కూడా ఫిర్యాదు మున్సిపల్ కమిషనర్ కు చేసినట్లు, కోర్టులో ఉన్న భూమిపై తగిన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను కోరారు...

# అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత బహుజన సేన సమావేశంలో బహుజనులంతా ఏకం కావాలి రాజ్యాధికారం సాధించుకోవాలి

## బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి - 26:** అంబర్పేట్ మహారాణ ప్రతాప్ మినీ హాల్లో అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన అఖిల భారత బహుజన సేన సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. అఖిలభారత బహుజన సేన కార్యకర్తల నాయకుల ముచ్చట్ల అభిప్రాయాల సమావేశం మహారాణా ప్రతాపాల్లో జరిగింది మొదటగా తొలి పరిచయం అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ కార్యకర్తలు బహుజన బిడ్డల గురించి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన కూడా బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు సోదరీమణులు పేదరికంలో మగ్గి ఇప్పుడున్న పార్టీల జెండాలు మోసి జిందాబాద్ల కొట్టి బానిసలుగా బ్రతుకుతున్నాం పోరాట పటిమతో ఎక్కడ బహుజనులకు అన్యాయం జరిగిన జెండా ఎత్తి పిడికిలి బిగించి పోరాటం చేసి ప్రభుత్వం లో ఉన్న ఈ అవినీతిపరులను అన్యాయం చేసే వాళ్ళను మెడలు వంచి న్యాయం వచ్చేవరకు పోరాడుదామని అంతిమంగా అధికారమే లక్ష్యమని అందులో మనం అందరూ పోరాట యోధులుగా మహనీయులను ఆదర్శంగా తీసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పెరియార్ రామస్వామి శివాజీ మహారాజ్ ఇలాంటి పెద్దల ఆశీర్వాదంతో ముందుకెళ్లి అధికారం సాధిద్దామని పేదరికం నిర్మూలించడానికి అదేవిధంగా బహుజనులకు రాజ్యాధికారం సాధించి దేశాభివృద్ధిలో కూడా మనం ముందుకు వెళ్దామని మీ అందరూ సహకరించాలని పిలుపునివ్వడం జరిగింది దేరీ రామచంద్ర యాదవ్ సమావేశానికి విచ్చేసిన బహుజన బిడ్డలనుదేశించి ప్రసంగిస్తూ అడుక్కుంటే అధికారం రాదు అధికారమే మాస్టర్ కి అన్ని సమస్యలను దూరం చేయటానికి కేవలం అధికారమే అవసరం అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాటం చేద్దాం ఒకరికొకరు చేతులు కలిపి అంబర్పేట్ శీనన్నను బలోపేతం చేసి ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్దామని 28 29 లో జరిగే ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంటులో కూడా మన జెండా ఎగరవేద్దామని కోరుకోవడం జరిగింది జెండా ఆవిష్కరణతో పాటు సిద్ధాంత పరంగా ఎజెండా తయారు చేసుకొని ఈ రెండు మూడు సంవత్సరాల్లో ఇప్పుడున్న భోజనం సేన తో పాటు పార్టీని కూడా డిక్లేర్ చేసుకుని పోరాటం చేద్దామని బహుజనుల రాజ్యము భోజనలకు న్యాయం బహుజనులకు అధికారం అనే నినాదంతో ముందుకు వెళ్దామని పేర్కొనడం జరిగింది బీసీలందరూ మన ఓట్లు మనం వేసుకోవాలి మన వాళ్ళని గెలిపించుకోవాలి కేవలం ఇప్పుడు అధికారంలో ఉన్న వాళ్ళు 8 9% ఉన్నవాళ్లే మనల్ని మేల్కోవడం మనం బానిసలుగా పని చేయడం పల్లకి మూత మానేయాలని అదేవిధంగా వాళ్లకు జై కొట్టుడు కూడా మానేయాలని వీరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు ముఖ్యంగా అధికారం కోసం పని చేద్దామని అనేక మంది పెద్దలు మహిళలు యువత అందరూ ఏకమై పోరాడుదాం అని జై బహుజన్ జై బీసీ జై ఎస్సీ ఎస్టీ భోజనాల ఐక్యత వర్ధిల్లాలని పేర్కొంటూ కార్యక్రమం మహా గొప్పగా ఘనంగా సమావేశం ముగించడం జరిగింది. రెండవ మీటింగ్ కు అందరికి భారీ ఎత్తున మనం ఈ వర్క్ షాప్ కూడా తయారు చేసుకుని అందరు కలిసి మరొక సమావేశం ఏర్పాటు చేద్దామని డిక్లేర్ చేయడం జరిగింది ఈ సమావేశంలో అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్ తో పాటు దేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఈసీ ఫెడరేషన్ అధ్యక్షులు కుమార్ యాదవ్ యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ పెల్లి శ్రీనివాస్ మహిళలు యువత పెద్దలు పాల్గొని ఉన్నారు అనేక మంది బహుజనులు పెద్దలు 33 జిల్లాల నుండి అదేవిధంగా హైదరాబాద్ పట్టణం నుంచి ఎక్కువ ఎక్కువ మంది హాజరై ఈ సమావేశం విజయవంతంగా ముగించడం జరిగింది.

# అమలక ఏకాదశి - అమలక ఏకాదశి వ్రత మహత్యం

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి - 26:** ఒక సంవత్సరంలో మొత్తం 24 ఏకాదశులు ఉంటాయి,హిందూ సంప్రదాయంలో ఏకాదశి తిథి చాలా ప్రాముఖ్యత ఉంది,ప్రతి ఏకాదశి ప్రత్యేకమైనదే!ఒక్కో ఏకాదశికి ఒక్కో విశిష్టత ఉంటుంది,అమలక ఏకాదశి ఫాల్గుణ మాసంలో హోలీ పండుగకు ముందు వచ్చే ఏకాదశిని అమలక ఏకాదశి లేదా అమలకి ఏకాదశి అంటారు,ఈరోజు ఉసిరి చెట్టును శ్రీమహావిష్ణువు స్వరూపంగా భావించి విశేష పూజలు చేస్తారు,అమలక అంటే ఉసిరికాయ అని అర్థం, ఉసిరిక చెట్టును పూజించడమే ఈరోజు ప్రాధాన్యత కాబట్టి ఈఏకాదశికి అమలకు ఏకాదశి అని పేరు వచ్చింది, ఉత్తరాదిన ఈనాటి నుంచి హోలీ వేడుకలు ప్రారంభం అవుతాయి,ఏకాదశి రోజు ఉపవాసం,జాగారం చేసి శివకేశవులను ఆరాధిస్తే మోక్షం కలుగుతుందని శాస్త్ర వచనం,ఏకాదశి అంటే పదకొండు అని అర్థం,మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు,ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేయించే అంతరేంద్రియం అయిన మనసు కలిపితే పదకొండు,ఈ పదకొండును భగవంతునిపై కేంద్రీకరించి ఉపవాస జాగారాలతో గడపడమే ఏకాదశి ప్రత్యేకత,ప్రతినెలా వచ్చే ఏకాదశి రోజున శ్రీహరిని పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూరుతాయి,ఏకాదశి రోజున ఉపవాసం చేసి, శేషశాయి అయిన లక్ష్మీనారాయణ మూర్తిని స్తుతిస్తే కోటి పుణ్యాల ఫలం లభిస్తుందని విశ్వాసం. అమలక ఏకాదశి వ్రతాన్ని చేసేవారు ఈరోజు ఉపవాసం చేసి,లక్ష్మీనారాయణుల స్వరూపమైన ఉసిరిక చెట్టును పసుపు కుంకుమలతో,ధూప దీపాలతో పూజించడం సంప్రదాయం,సాయంత్రం వరకు ఉపవాసం ఉన్న తరువాత చంద్ర దర్శనం చేసి ఉపవాసాన్ని విరమించవచ్చు,మరికొంత మంది ఎంతో నియమనిష్టలతో ఏకాదశి వ్రతాన్ని చేస్తుంటారు,వారు ఏకాదశి ఘడియలు ముగిసి ద్వాదశి ఘడియలు వచ్చిన తరువాతనే ఉపవాస విరమణ చేస్తుంటారు, ఈనియమాలు వారివారి పూర్వీకుల కాలం నుంచి పాటిస్తున్న సంప్రదాయాలను అనుసరించి మారుతుంటాయి,అమలక ఏకాదశి వ్రతాన్ని ఆచరించే వారు సూర్యోదయంతోనే నదీస్నానం లేదా సముద్ర స్నానం చేయాలి, వీలుకాకుంటే స్నానం చేసే నీటిలోకి పుణ్య నదులను ఆవాహన చేసుకొని స్నానం చేయాలి,ఇంట్లో పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని శ్రీలక్ష్మీ నారాయణుల విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం చేయాలి,అనంతరం శ్రీలక్ష్మీనారాయణులను గంధం, కుంకుమ,పసుపు రంగు పూలు, తులసీదళాలతో పూజించాలి, విష్ణు సహస్రనామ పారాయణ విధిగా చేయాలి,ఉసిరిక చెట్టును పూజించాలి, సమీపంలోని విష్ణు ఆలయానికి వెళ్లి ఆవునేతితో దీపం పెట్టి తులసీమాలను సమర్పించాలి,అమలక ఏకాదశి వ్రతం చేసేవారు అన్నదానం,గోదానం, వస్త్రదానం,జలదానం చేయడం శ్రేష్ఠం,అమలక ఏకాదశి వ్రతం ఆచరించినవారు మరుసటి రోజు శుచిగా నిత్య పూజాదికాలు ముగించుకొని శ్రీలక్ష్మీ నారాయణునికి మహా నైవేద్యం సమర్పించాలి, అనంతరం ఒక బ్రాహ్మణునికి భోజనం పెట్టి దక్షిణ తాంబూలాలతో సత్కరించి నమస్కరించాలి,అనంతరం భోజనం చేసి ఉపవాసాన్ని విరమించాలి,ఈ విధంగా అమలక ఏకాదశి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తే శ్రీమహావిష్ణువు అనుగ్రహంతో ధనధాన్యాలు,సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.



# స్టాక్ మార్కెట్లు క్రాష్

## 1,235 పాయింట్లు పతనమైన సెనెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో పాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల పెట్టుబడులను ఉప సంహరించుకున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ ట్రేడ్ పాలసీని దృష్టిలో పెట్టుకొని పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు. పలు దేశాలపై సుంకాలను అమలు చేయనున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దాంతో ప్రపంచ మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతిన్నది. ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై సైతం పడింది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సూచీలు 77,261.72 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. ఇక దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. ఇంట్రాడేలో 77,337.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెనెక్స్.. అత్యల్పంగా 75,641.87 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. ఇక చివరకు 1,235.08 పాయింట్ల నష్టంతో 75,838.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 299.45 పాయింట్లు పతనమై.. 23,045.30 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,019 షేర్లు లాభపడ్డాయి. మరో 2,552 షేర్లు పతనం కాగా.. 79 షేర్లు మారలేదు. నిఫ్టీలో ట్రెంట్, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌బీఐ అత్యధికంగా నష్టపోయాయి. అపోలో హాస్పిటల్స్, బీపీసీఎల్, టాటా కన్స్యూమర్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి రెండుశాతం పతనమయ్యాయి. అన్ని రంగాల సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ సూచీలు ఒక్కొక్కటి 4 శాతం వరకు తగ్గాయి. బ్యాంక్, పవర్, టెలికాం, క్యాపిటల్ గూడ్స్ ఒక్కొక్కటి 2 శాతం దిగజారాయి.


# కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్ పార్క్

**40 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న సంస్థ**




ప్రముఖ టెక్నాలజీ సేవల సంస్థ కంట్రోల్‌ఎస్..హైదరాబాద్‌లో 40 ఎకరాల స్థలంలో నూతన డాటాసెంటర్ పార్క్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. నగరానికి సమీపంలోని చంద్రవెల్లి ఇండస్ట్రీయల్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈ డాటా సెంటర్ పార్క్ సామర్థ్యం 600 మెగావాట్లు. ప్రస్తుతం సంస్థ 52 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 600 మెగావాట్లకు పైకి చేరుకోనున్నది. ఈ సందర్భంగా కంట్రోల్‌ఎస్ డాటాసెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని, వ్యాపార విస్తరణలో భాగంగా ఇక్కడ డాటాసెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లో మూడు డాటాసెంటర్లతోపాటు ముంబై, చెన్నై, బెంగళూరు, నోయిడా, కోల్‌కతాలో కూడా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లో 1,300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డాటా సెంటర్లు ఉండగా, 2026 నాటికి ఇది 1,800 మెగావాట్లకు చేరుకోనున్నదని సర్వేలు అంచనావేస్తున్నాయి. భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌పర్మేషన్, ఏఐ, క్లౌడ్, ప్రాంతీయంగా డాటా సేవలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది.

## నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యకు ప్రధాన కారణం మున్సిపల్ అధికారుల వైఖరి కారణం..






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26 డిమాండ్లు:** తక్షణమే డంపింగ్ యార్డ్ లో ఉన్న 2000 టన్నుల చెత్తను తరలించడానికి రోజుకు 50 లను ఉపయోగించాలి. తక్షణమే రోజుకు కనీసం 200 టన్నుల చెత్త తరలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. డంపింగ్ యార్డ్‌లో హిటాచిల సహాయంతో చెత్తను ఒకవైపు తరలించి, రోజువారీగా వచ్చే ఆటోలు లోపలికి వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలి. ఈ సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమైన డిప్యూటీ కమిషనర్‌పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యల కోసం జగద్గిరిగుట్ట డంపింగ్ శాటిలైట్ ట్రాన్స్ఫర్ సెంటర్ ని సందర్శించడం జరిగింది. సైబరాబాద్ కమిషనర్ కి సమస్యలు మరియు పరిష్కారం వంటి అంశాలతో వినతిపత్రం సమర్పిస్తాము.. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ సమస్యను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

## శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా బాలానగర్ పోలీసుల స్పెషల్ డ్రైవ్





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26:** శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ లక్ష్యంగా సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గురువారం రాత్రి బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ ఎర్ర గోడలు ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి పర్యవేక్షణలో ఏకంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. పోలీసులు ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను విస్తృతంగా తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులపై జరిమానాలు విధించడంతో పాటు కొన్ని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ తరహా తనిఖీలు చేపట్టినట్టు స్పష్టం చేశారు. వాహనదారులు విధిగా సహకరించాలని సూచించారు. వాహన యాజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనల మేరకు నంబర్ ప్లేటు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

# బిలియనీర్ల జాతర.. వారానికి నలుగురు కొత్త కోటీశ్వరులు

**ప్రపంచవ్యాప్తంగా వారానికి నలుగురు అవతరణ**

**గత ఏడాది వెల్లువలా కొత్త కోటీశ్వరులు**

**రూ.170 లక్షల కోట్లు పెరిగిన సంపన్నుల సంపద**

**ఆక్స్‌ఫామ్ నివేదికలో వెల్లడి**



ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల సంపద వేగంగా పెరుగుతూపోతున్నది. కొత్త బిలియనీర్లూ అంతే స్పీడుగా పుట్టుకొస్తున్నారు. గత ఏడాది సగటున వారానికి నలుగురు బిలియనీర్లు అవతరించారని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక తెలియజేసింది మరి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా 'టేకర్స్ నాట్ మేకర్స్' పేరిట ఆక్స్‌ఫామ్ సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. ఏటా ఈ సదస్సు తొలిరోజు అంతర్జాతీయ అసమానతలపై ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈసారి రిపోర్టు పేరుకు తగ్గట్టుగానే.. ప్రపంచంలోని ధనికులకు, మిగతా జనాభాకు మధ్యనున్న సంపద అంతరాన్ని గట్టిగానే ఆవిష్కరించడం విశేషం.

### మూడు రెట్లు వేగంగా..

2023తో పోల్చితే 2024లో ప్రపంచంలోని శ్రీమంతుల సంపద మూడు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. ప్రపంచ బిలియనీర్ల సంపద ఏకంగా ఈ ఒక్క ఏడాదే 2 లక్షల కోట్ల డాలర్లు (రూ.170 లక్షల కోట్లు) పెరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10 మంది అత్యంత ధనవంతులు కలిసి నిరుడు రోజూ సగటున 100 మిలియన్ డాలర్లు సంపాదించారని ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది. అంతేగాక వీరి సంపదలో 99 శాతం కోల్పోయినా ఇంకా వారు బిలియనీర్లుగానే ఉండొచ్చని చెప్తూ ప్రస్తుతం వారెంత ధనవంతులో చెప్పే ప్రయత్నం చేసింది. నిజానికి 2023లో రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ధనంతో బతుకు వెళ్లదీసినవారు 360 కోట్ల మంది అని ప్రపంచ బ్యాంక్ గణాంకాలు చెప్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఇది దాదాపు సగానికి సమానం కావడం గమనార్హం. అయితే 1990 నుంచి ఆర్థిక సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పులు పెద్ద ఎత్తున ఉంటున్నా.. పేదరికంలో జీవిస్తున్నవారి సంఖ్య మాత్రం బాగానే తగ్గిందని చెప్పవచ్చుంటూ ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది.

### లండన్‌పై పర్చినా మిగిలే ఉంటది

1765 నుంచి 1900 మధ్య సాగిన వలసవాదంలో భారత్ నుంచి బ్రిటన్‌కు చేరిన సంపద విలువ ఇప్పుడు 64.82 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని తాజా నివేదికలో ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. ఇక ఇందులో సగానికిపైగా అక్కడున్న శ్రీమంతుల్లో 10 శాతం మంది వద్దే ఉన్నదని, దాని విలువ 33.8 ట్రిలియన్ డాలర్లుగా పేర్కొన్నది. బ్రిటీష్ 50 పౌండ్ నోట్లతో లండన్ నగరం మొత్తాన్ని నాలుగుసార్లు పరిచినా ఇంకా ఆ విలువను అందుకోలేమని ఈ సందర్భంగా ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, వ్యాపారం పేరుతో భారత్‌కు వలస వచ్చిన ఆంగ్లేయులు.. ఇక్కడి అపారమైన సంపదను వారి దేశానికి కొల్లగొట్టుకుపోయారని చరిత్ర చెప్తున్న నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

### ఆక్స్‌ఫామ్ నివేదిక ముఖ్యాంశాలు

**ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద విలువ 400 బిలియన్ డాలర్లను దాటేసింది. త్వరలో ట్రిలియనీర్ హోదాను కూడా మస్క్ అందుకుంటారని అంచనా.**

**ప్రస్తుత పరిస్థితులనుబట్టి 2034కల్లా ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు ట్రిలియనీర్లు అవతరించవచ్చు. ఏడాది క్రితం ఈ అంచనా ఒక్క ట్రిలియనీర్‌గానే ఉండటం గమనార్హం.**

**2020 నుంచి 2023 మధ్య బిలియనీర్ల సంపద రెట్టింపైంది. కరోనా ప్రభావం సంపద సృష్టిపై పెద్దగా లేదన్న అభిప్రాయాలు. అయితే ఇదే సమయంలో పేదరికంలోకి దాదాపు 500 కోట్ల జనాభా.**

**ధనిక, పేద మధ్య తారతమ్యం దక్షిణాది దేశాల్లోనే ఎక్కువ. ఆఫ్రికా, ఆసియా, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాల్లో ఆదాయంలో 20 శాతం 1 శాతం సంపన్నుల చేతుల్లోకే వెళ్తున్నది. ఐరోపా దేశాలతో పోల్చితే ఇది రెట్టింపు.**

**ప్రపంచ శ్రామిక శక్తిలో 90 శాతం కలిగిన అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ప్రపంచ ఆదాయంలో కేవలం 21 శాతాన్నే అక్కడి శ్రామికులు అందుకుంటున్నారు.**

**ప్రపంచ జనాభాలో 20 శాతంగానే ఉన్న ఉత్తరాది దేశాలు ప్రపంచ సంపదలో 70 శాతాన్ని ఒడిసి పట్టుకుంటున్నాయి.**

**ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థల్లో నిర్మాణాత్మక సంస్కరణలు అమలైతేనే ఆదాయ అసమానతల్ని రూపుమాపవచ్చు.**

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్షను విడనాడాలి

**-సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**-టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26**: వికారాబాద్ జిల్లాలో ఫెడరేషన్ అడ్ హక్ కమిటీ ఏర్పాటు

వికారాబాద్, ఫిబ్రవరి 26: జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్ష,నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్లపైకొచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడుస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉండిపోయిందని ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా 252 జీవోను సమూలంగా సవరించి,అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని అన్నారు. ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేంగా పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ మిద్దెల సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, వికారాబాద్ జిల్లా నాయకులు లాలయ్య,కృష్ణ,ఆంజనేయులు, నర్సింహులు, సత్యనారాయణ, రాజు,మాణిక్యం,అరుణ్, రామకృష్ణ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అడ్ హాక్ కమిటీ ఏర్పాటు టీడబ్ల్యూజేఎఫ్ వికారాబాద్ జిల్లా అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా కన్వీనర్ గా కే.లాలయ్య, కో-కన్వీనర్లుగా ఎం.కృష్ణ, వై.ఆంజనేయులు, బి.నర్సింలు, సత్యనారాయణ, రాజు తదితరులు కమిటీలో ఉన్నారు.

# హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ 30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 26 - ఫిబ్రవరి -26:** జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన జీఓ నంబర్ 252, జీఓ 103 సవరణలపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఖఔజీఖీ) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగించనున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది. హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, జర్నలిస్టులకు న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.